అల్లూరిస్ఫూర్తి యువతకు మార్గదర్శకం

జిల్లా పరిషత్ కార్యాలయంలో అల్లూరి జయంతి వేడుకలలో కలెక్టర్

విశాలాంధ్ర-పార్వతీపురం: అల్లూరి సీతారామరాజుత్యాగం, పోరాటపటిమ, ఆయన సేవలను విజయనగరం, పార్వతీపురం జిల్లా కలెక్టర్లు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్, ఎ శ్యాం ప్రసాద్ కొనియాడారు. విజయనగరం జిల్లా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో అల్లూరి సీతారామరాజు 128వ జయంతి వేడుకలు జరగగా వారుముఖ్యఅతిథిలుగా పాల్గొన్నారు. అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలువేసి, జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులు అర్పించారు.

జేసీ శోభిక ఆధ్వర్యంలో...

విశాలాంధ్ర-పార్వతీపురం: అల్లూరి సీతారామ రాజుత్యాగం, పోరాట పటిమ నేటి యువతకు మార్గదర్శకమని జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్.శోభిక అన్నారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో అల్లూరి సీతారామరాజు 128వ జయంతి వేడుకలు రెవిన్యూశాఖ ఆధ్వర్యంలో జరగగా ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలువేసి, జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులు అర్పించారు. భారత స్వాతంత్ర్య పోరాటంలో నిస్వార్థంగా పోరాడిన గొప్ప సమరయోధుడు అల్లూరి సీతారామరాజుని కొనియాడారు. ఆయన చూపిన వీరత్వం, త్యాగం అందరికీ ఆదర్శమని ప్రసంసించారు. కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి కె.హిమలత, ఇతర అధికారులు, కలెక్టర్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పోలీస్ కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు

విశాలాంధ్ర-పార్వతీపురం: విప్లవ జ్యోతి,మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 128వ జయంతిని పురస్కరించుకొని జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి, పోలీసు అధికారులు, సిబ్బంది అల్లూరి చిత్ర పటానికి పూలమాలలు వేసి, పుష్పాలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూఅల్లూరి సీతారామరాజు భారత స్వాతంత్ర చరిత్ర లో ఒక మహోజ్వలశక్తని తెలిపారు. బ్రిటిష్ వారి గుండెల్లో సింహస్వప్నంగా నిలిచిన విప్లవ జ్యోతిఅని, ఆయన జరిపిన సాయుధ పోరాటం స్వతంత్ర చరిత్రలో ఒక ప్రత్యేక అధ్యాయమని కొనియాడారు. సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం వస్తుందనినమ్మి, దాని కొరకే చిన్నతనంలోనే తన ప్రాణాలర్పించాడన్నారు. ఆయన దేశభక్తి స్ఫూర్తి, భారతీయ జాతీయవాదం జ్వాలలను రేకెత్తించిందన్నారు. దేశంలో బ్రిటిష్ పాలకుల దోపిడీ, దురాగతాలు, దమనకాండలకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేపట్టేందుకు అనేకమందిని ప్రేరేపించిందని గుర్తుచేశారు. సీతారామరాజు గారు సాగించిన సాయుధ పోరాటం తెలుగు జాతి చరిత్రలో గొప్ప ఘట్టంగా చిరస్థాయిగా నిలిచి ఉంటుందన్నారు. అల్లూరి సీతారామ రాజు నేడు భౌతికంగా మన మధ్య లేనప్పటికీ స్వాతంత్ర్య సంగ్రామంలో ఆయన చూపిన తెగువ, పట్టుదల మనందరికి ఆదర్శనీయం, స్ఫూర్తిదాయకమని, ఆమహావీరుడిని ప్రతి ఒక్కరం స్మరించుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ థామస్ రెడ్డి, ఏఆర్ ఆర్ఐ నాయుడు, రాంబాబు , ఏ ఏఓ సతీష్ బాబు, ఏ-సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, పలువురుఎస్ఐలు, ఆర్ఎస్ఐ లు, ఎస్టిఫ్ ,జిల్లా పోలీస్ కార్యాలయంలో విధులు నిర్వర్తించే వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఐటిడిఏ కార్యాలయంలో అల్లూరి జయంతి

విశాలాంధ్ర-పార్వతీపురం: అల్లూరి సీతారామరాజుత్యాగం, పోరాటపటిమ నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్, పార్వతీపురం సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ తెలిపారు.ఐటిడిఏ గిరిమిత్ర సమావేశ మందిరంలో అల్లూరి సీతారామరాజు 128వ జయంతి వేడుకలు జరగగా ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు. అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలువేసి, జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులు అర్పించారు. ఐటిడిఏ కార్యాలయ ఆవరణలో గల అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి నమస్కారములు చేశారు.భారత స్వాతంత్ర్య పోరాటంలో నిస్వార్థంగా పోరాడిన గొప్ప సమరయోధుడు అల్లూరి సీతారామరాజుని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ అధికారులు,ఉద్యోగులు, గిరిజనులు ఐటిడిఏసిబ్బంది పాల్గొన్నారు.

ఐటీడీఏలో ఘనంగా అల్లూరి జయంతి

విశాలాంధ్ర-సీతంపేట: ఐటీడీఏలో అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలవేసి పివో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఐటిడిఏ పీవో సి.యశ్వంత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అల్లూరి దేశానికి చేసిన సేవ ఎనలేనిదని, ఆయనను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జి.చిన్నబాబు, డిడి అన్నదొర్కై,ఏవో సునీల్, డిప్యూటీ డిఈవో, రామ్మోహన్ రావు, ఏఎంవో కోటిబాబు ఎన్ఆర్ఈజీఎస్ ఏపీడి, శ్రీహరిరావు ఇతర అధికారులు, ఐటిడిఏ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల షాపులను తనిఖీలు చేసిన ఏవో అవినాష్

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలో బూర్జలోని విజయరామ ఫెర్టిలైజర్ షాప్, సీతానగరంలోని గ్రోమోర్ ఎరువుల షాపులను మండల వ్యవసాయ శాఖ అధికారి ఎస్ అవినాష్ శుక్రవారం ఆకస్మిక తనిఖీలుచేశారు. పురుగుమందుల స్టాక్, బిల్లులు, ధరలపట్టిక, నాణ్యత పరిశీలనతోపాటు అన్నిఅంశాలను పరిశీలించారు. అధికధరలకు అమ్మకాలుజరిపిన, అక్రమంగా అమ్మకాలు జరిపిన కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయనతో పాటు ఆయా గ్రామాలసచివాలయ విఏఏలు పాల్గొన్నారు.

ఉద్యోగుల భద్రత సర్క్యులర్ అమలు చేయాలి
గేటు ధర్నా నిర్వహించిన ఎంప్లాయిస్ యూనియన్

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: ఆర్టీసీ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత సర్క్యులర్ ను తక్షణమే అమలు చేయాలని కోరుతూ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శుక్రవారం స్థానిక డిపో గేట్ వద్ద ఉద్యోగులు గేటు ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మరిపి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఈనెల 4, 5 తేదీలలో గేటు ధర్నా నిర్వహించడం జరుగుతుందన్నారు.గత ఆరు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న పదోన్నతులు ఇవ్వడం లేదని పదోన్నతులు పొందకుండానే సంవత్సరానికి దాదాపు 2000 మంది పదవి విరమణ చేయడం జరుగుతుందన్నారు. విలీనానికి ముందున్న నిబంధనల మేరకు పదోన్నతులు కల్పించాలని, పదోన్నతులు ఆలస్యం అయితే అధికారుల మాదిరిగా కిందస్థాయి ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలన్నారు. ఖాళీగా ఉన్న ఉద్యోగాలను తక్షణమే భర్తీ చేయాలని, ప్రభుత్వం చెల్లించాల్సిన డిఎ, ఏరియర్స్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని కోరారు. విశ్రాంత ఉద్యోగులకు, మరణించిన ఉద్యోగులకు చెల్లించాల్సిన లీవ్ ఎన్కాష్మెంట్, గ్రాట్యుటీ, సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ నేటికీ చెల్లించలేదని వీటిని తక్షణమే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిపో వర్కింగ్ ప్రెసిడెంట్ టీవీ నాయుడు కార్యదర్శి కత్తిరి. నర్సింగరావు, అధ్యక్షులు డిఏ నాయుడు జోనల్ సహాయ కార్యదర్శి కే బి లత గ్యారేజ్ కార్యదర్శి తేజే స్వరావు జిల్లా ఉపాధ్యక్షులు బి ఆనంద్ బీడీ నాయుడు ఏకే రావు పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.

విశ్వభారతి స్కూల్ పై దర్యాప్తు నిర్వహించాలి : ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర-మక్కువ : మండలంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్య దర్శి బి.రవికుమార్ మాట్లాడుతూ మండల కేంద్రం లో విశ్వ భారతి యుపి స్కూల్ స్మార్ట్ క్లాస్ మరియు ఐసిఎస్సిసిబిఎస్ఈ, స్టేట్ బోర్డ్ కరికులం అని బ్యానర్లో ప్రచారం చేసుకుంటున్నారు. దీనికి ప్రభుత్వ అనుమతి వుందో. లేదో జిల్లా విద్య శాఖ దర్యాప్తు నిర్వహించాలని కోరారు. పుస్తకాలు అధిక ధరలు అమ్ముతున్నారని వస్తున్న ఆరోపణలపై సమగ్ర విచారణ చేపట్టాలని కోరారు. అలాగే టిసిల కోసం విద్యార్థులు వస్తే,విద్యార్థుల తల్లిదండ్రులను వేధిస్తున్నారని అన్నారు. అలాగే బస్సులకు ఫిట్నెస్,మించి విద్యార్థులని ఎక్కిస్తే తక్షణమే బస్సును సీజ్ చేయాలని ఆర్టీఓ అధికారులని కోరారు. లేనియెడల పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి హరి కృష్ణ,దుర్గ ప్రసాద్,వికాస్, చరణ్, మండల నాయకులు తదితరులు పాల్గున్నారు.

నేటి జిల్లా విస్తృత స్థాయి సమావేశం విజయవంతం చేయండి
మాజీ ఎమ్మెల్యే జోగారావు

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: జిల్లా కేంద్రంలో నేడు శనివారం జరగనున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా స్థాయి విస్తృత సమావేశంను విజయవంతం చేయాలని పార్వతీపురం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు నియోజకవర్గ పార్టీ ముఖ్య కేడర్ కు పిలుపునిస్తూ శుక్రవారం తన క్యాంప్ కార్యాలయంలో మూడు మండలాలు, పురపాలక సంఘం సంఘం పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు జిల్లా కేంద్రంలో గల సౌందర్య థియేటర్ రోడ్డు రాయల్ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ వద్ద జిల్లా పార్టీ అధ్యక్షులు శత్రుచర్ల పరీక్షిత్ రాజు అధ్యక్షతన జిల్లా స్థాయి విస్తృత సమావేశం నిర్వహిస్తామని ఈ ముఖ్య సమావేశానికి అతిథు లుగా రాష్ట్ర సీనియర్ నాయకులు శాసన మండల విపక్ష నేత ఎమ్మెల్సీ సభ్యులు బొత్స సత్యనారాయణ, ఉత్తరాంధ్ర జిల్లాల పార్టీ రీజనల్ కోఆర్డినేటర్ కురసాల కన్నబాబు, ఎంపీ, ఎమ్మెల్సీలు రానున్న నేపథ్యంలో విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, మూడు మండలాల పార్టీ అధ్యక్షులు బోమ్మి రమేష్, బొంగు చిట్టి రాజు పాలవలస మురళీకృష్ణ, వైస్ ఎంపీపీ సిద్దా జగన్నాథం, ఎంపీపీ ప్రతినిధి మజ్జి శేఖర్, రాష్ట్ర ప్రచార విభాగం కార్యదర్శి బంకపల్లి వాసుదేవరావు పాల్గొన్నారు.

పి4 వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్, జేసీ , డిఆర్ఓలు

విశాలాంధ్ర-పార్వతీపురం: మార్గదర్శి... బంగారుకుటుంబం (పి4) పై శాసన సభ్యులతో రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్, జాయింట్ కలెక్టర్ ఎస్ ఎస్ శోభిక, జిల్లా రెవిన్యూ అధికారి కె. హేమలతలు హాజరై పి 4గూర్చి తెలుసుకున్నారు.

పొగాకుతో ప్రాణాంతకం...
ఎన్సీడి పిఓ డాక్టర్ జగన్మోహన్

విశాలాంధ్ర-బెలగాం : పొగాకు ఉత్పత్తుల వినియోగంతో కలిగే దుష్ప్రభావాలపై అవగాహన పెంచి భవిష్యత్ తరాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని జిల్లా ఎన్సీడి ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్మోహనరావు పేర్కొన్నారు. పొగాకు వ్యతిరేక మాసోత్సవాల సందర్భంగా బెలగాం చర్చివీదిలోని డివిఎం ఉన్నత పాఠశాలలో శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పొగాకు వలన అనారోగ్య సమస్యలను సూచించే పోస్టర్లను ప్రదర్శించి విద్యార్థులచే చదివించారు. ఈసందర్భంగా డాక్టర్ జగన్మోహన్ రావు మాట్లాడుతూ సామాజిక ప్రగతికి ఆరోగ్యకరమైన జీవనశైలి ఉండాలని, విద్యార్థి దశ నుండే అలవర్చుకోవాలని సూచించారు. పొగాకు ఉత్పత్తులైన సిగరెట్, బీడీ, చుట్ట, ఖైనీ, గుట్కా వినియోగం ఆరోగ్యంపై తీవ్రమైన దుష్ప్రభావాలను కలిగిస్తుందని ముఖ్యంగా ప్రాణాంతక వ్యాధులైన క్యాన్సర్ మహమ్మారికి కారణ భూతమవుతుందని తెలియజేశారు. శరీరంలో ముఖ్యమైన అవయవాలను నాశనం చేస్తుందన్నారు. నోటి క్యాన్సర్, ఊపిరితిత్తులు, రక్త క్యాన్సర్, మూత్రపిండాలు మరియు దీర్ఘకాలిక వ్యాధులైన పక్షవాతం, అంధత్వం, చిగురవాపు, గుండె వ్యాధులు, ఆయాసం, సంతానోత్పత్తి తగ్గిపోవడం, ఎముకల బలహీనత ఇంకా అనేక సమస్యలు ఎదురవుతాయన్నారు. వైద్య సిబ్బంది పలు శాఖల సమన్వయంతో జూలై 21 వరకు జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. అనంతరం అందరిచే పొగాకు వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వి. శ్రీధర్, ఎన్టిసిపి కౌన్సిలర్ కె. భవాని, డిప్యూటీ డెమోలు సన్యాసిరావు, యోగీశ్వరరెడ్డి, ఎపిడెమిక్ ఈఓ సత్తిబాబు, పిఈటి అశోక్ నాయుడు, వైద్య సిబ్బంది ఉమామహేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

సిపిఐ పార్టీ బలోపేతానికి మహాసభల నిర్వహణే కీలకం
సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాలేపల్లి వెంకటరమణ

విశాలాంధ్ర-చింతపల్లి: మహాసభలు నిర్వహించుకోవడం ద్వారానే భారత కమ్యూనిస్ట్ పార్టీని మరింత బలోపేతం చేసుకునేందుకు వీలు పడుతుందని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాలేపల్లి వెంకటరమణ అన్నారు. ఆ పార్టీ మండల కార్యదర్శి పేట్ల పోతురాజు ఆధ్వర్యంలో స్థానిక గిరిజన ఉద్యోగ భవన్ లో నిర్వహించిన అల్లూరి జిల్లా సమితి సమావేశానికి ఆ పార్టీ జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణతో కలసి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు ఈ సందర్భంగా పొట్టిక సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయిలోనే గాక జాతీయస్థాయిలోను శాఖలు, మహాసభల ద్వారానే పార్టీని మరింత బలోపేతం చేసుకునే వీలుంటుందన్నారు. ఆ దిశగా పార్టీ శ్రేణులు కార్యచరణతో ముందుకు సాగాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. అదే క్రమంలో విద్యుత్ సర్దుబాటు చార్జీల పెంపును తగ్గించాలని, స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ఉపసంహరించుకోవాలని, అదానీ తో చేసుకున్న సోలార్ ఒప్పందాలను రద్దు చేసుకోవాలని తలపెట్టిన నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాది కాలంలోనే సర్దుబాటు చార్జీల పేరిట విద్యుత్ చార్జీలను నాలుగుసార్లు పెంచి ప్రజలపై 15,485 కోట్ల భారం మోపారని ఆరోపిం చారు. కార్మికుల హక్కులు కాలరాసే క్రమంలో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని ఈ నెల 9న నిర్వహించ తలపెట్టిన దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేసేందుకు కార్మికులు, కర్షకులు, రైతులు కలసి రావాలని, ఈ సమ్మెకు సిపిఐ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు సుంకర విష్ణుమూర్తి, షేక్ రహిమాన్, గంజారి రమణ, అంజలి శనివారం సర్పంచ్ పేట్ల రాజుబాబు, ఎర్ర బొమ్మల ఎంపీటీసీ సభ్యుడు ఎస్ సత్తిబాబు, రావణాపల్లి ఎంపీటీసీ సభ్యురాలు ఇరువాడ సత్యవేణి, జిత్తు కుమార్, కూడా రాధాకృష్ణ, పోత్తూరు చిన్నారావు, కొర్ర మల్లేశ్వరరావు, గొల్లోరి కామేశ్వరరావు, ఇరువాడ దేముడు, దుంబ్రిగూడ మండల కార్యదర్శి రాజుబాబు, అధిక సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీల విజేతలకు మంత్రులచే బహుమతులు అందజేత

విశాలాంధ్ర-కొయ్యూరు: అల్లూరి జిల్లా కొయ్యూరు లో ఇటీవల నిర్వహించిన రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు రాష్ట్ర మంత్రులు, శాసన సభ స్పీకర్ మరియు ఎం పి లు చేతుల మీదుగా బహుమతుల ప్రధానం చేసారు.ఈ మేరకు అల్లూరి జయంతి పురస్కరించుకుని కృష్ణాదేవిపేట లో శుక్రవారం నిర్వహించిన జయంతి వేడుకల సందర్భంగా రాష్ట్ర శాసన సభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, రాష్ట్ర మంత్రులు వంగలపూడి అనితా కొల్లు రవీంద్ర, మంత్రి , కందుల దుర్గేష్ ఎం పి సి ఎం రమేష్, కలిశెట్టి అప్పలనాయుడు, జిల్లా కలెక్టర్ విజ్యకృష్ణన్, ఎస్. పి. తూహిన్ సిన్హా మరియు రాష్ట్ర మాజీ జీసిసి ఛైర్మెన్ ఎంవివి ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రథమ స్థానం విజేతకు 50వేలు ద్వితీయ శ్రేణి విజేత కు 30వేల నగదు బహుమతి గా అందజేశారు. స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే ఎంవివి సత్యనారాయణ జ్ఞాపకార్థం గా నిర్వహించిన ఈ క్రికెట్ రాష్ట్ర స్థాయి పోటీల్లో 42 టిములు పాల్గొన్నట్లు అల్లూరి యూత్ క్రికెట్ కొచ్ అంబటి నూకరాజు తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పాడేరు పట్టణంలో కూరుకుపోయిన మురుగు కాలువలు - శుభ్రం చేసుకుంటున్న స్థానికులు
పట్టించుకోని పంచాయితీ అధికారులు

విశాలాంధ్ర-పాడేరు: అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు పట్టణంలో కూరుకుపోయిన మురుగు కాలువలతో అవస్థలు పడుతున్న ప్రజలు పట్టించుకోని పంచాయతీ అధికారులు గత వారం రోజులుగా కురిసిన వర్షాలకు మురుగు కాలువల్లో నీరు చేరి ఉండిపోవడంతో దుర్వాసన వెదజల్లుతుండడంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. పట్టణంలో శుభ్రం చేయాల్సిన పంచాయితీ అధికారులు అటువైపుగా కన్నెత్తి చూడడం లేదని ప్రజలు అవేదన వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం విఎంఆర్సి రేకుల కాలనీలో కిడారి శ్రావణ్ కుమార్ క్యాంపు కార్యాలయం ఎదురుగా కృషిన వర్షాలకు నీరు చేరి సీసీ రంపు ల నుండి రోడ్లపై ప్రవేశిస్తుందని రెండు రోజుల నుండి పంచాయతీ అధికారులకు చెప్పిన పట్టించుకోలేదని ఆ గ్రామ నివాసి మహేష్ ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే చంద్రు పుట్టు ప్రాంతంలో మురుగు కాల్వల నీరు బయటకు వెళ్లకుండా అలాగే ఉండిపోవడంతో దోమలు పెరిగిపోయి మలేరియా టైఫాయిడ్ డెంగ్యూ తదితర వాటి జబ్బులు వచ్చే ప్రమాదం ఉందని ఆ గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు చొరవ తీసుకొని పట్టణంలో మురుగు కాలువలను శుభ్రం చేయాలని పలువురు కోరుతున్నారు.

పారిశుధ్యం పై దృష్టి పెట్టని పంచాయితీ అధికారులు
సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సింహాచలం

విశాలాంధ్ర-దుంబ్రిగుడ: పారిశుద్ధ్యం పై పంచాయతీ అధికారులు దృష్టి పెట్టడం లేదని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కె. కే సింహాచలం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోతంగి పంచాయతీ అధికారులు పారిశుధ్యం పై దృష్టి పెట్టకపోవడం సరికాదన్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాల కారణంగా సీజనల్ వ్యాధులు సోకే ప్రమాదం ఉందనిచెప్పారు. మండల కేంద్రంలోని అరకు పాడేరు ప్రధాన రహదారులకు ఇరువైపులా వయ్యారిభామ వివిధ పిచ్చి మొక్కలు పెరిగిపోయాయి అన్నారు. గ్రామానికి వెళ్లే ప్రధాన సిసి రోడ్లకు ఇరువైపుల కూడా పిచ్చి మొక్కలు పెరగడం వల్ల దీంతో నిత్యం అదే సిసి రోడ్ల నుంచి రాకపోకలు గ్రామస్తులు సాగిస్తుంటారు అని చెప్పారు. ఎక్కువగా మొక్కలు పెరిగి ఉండడం వల్ల విష సర్పాలు వంటి జంతువులు సెంచరిస్తుంటాయని దానివల్ల ఎప్పటికైనా ప్రమాదమే అని అభిప్రాయం వ్యక్తం చేశారు. వర్షాల వల్ల పిచ్చి మొక్కలు ఎక్కువగా ఉండటం వల్ల గ్రామస్తులు కూడా రోగుల పాడిన పడే అవకాశం ఉందని చెప్పారు. ఈ విషయంపై పంచాయతీ అధికారులు దృష్టి పెట్టి పారిశుధ్యం పై దృష్టి పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

సాయుధ పోరాట యోధుడు అల్లూరి సీతారామరాజు

విశాలాంధ్ర-చింతపల్లి: సాయుధ పోరాట యోధుడు, విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు అని సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాలేపల్లి వెంకటరమణ, జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ అన్నారు. అల్లూరి జిల్లా సమితి సమావేశానికి చింతపల్లి వచ్చిన వారు అల్లూరి 128వ జయంతిని పురస్కరించుకుని స్థానిక ట్రెజరీ ఆవరణలో ఉన్న అల్లూరి సీతారామరాజు నిలువెత్తు విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించి విప్లవ జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటీష్ పాలకుల దాస్య శృంకలాల నుంచి మన్యవాసులను రక్షించే క్రమంలో అల్లూరి రగిలించిన పోరాట స్ఫూర్తి తో మన్య ప్రాంతంలో సిపిఐ పార్టీ అనేక ఉద్యమాలు చేసి గిరిజనులకు భూములు సాధించి పెట్టడమే గాక, గిరిజనుల హక్కులను కాపాడడం జరిగిందన్నారు. ఉద్యమ స్ఫూర్తి దాతకు నివాళులు అర్పించడం గర్వకారణంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా సమితి సభ్యులు సుంకర విష్ణుమూర్తి, ఇరువాడ దేముడు, రావణా పల్లి ఎంపీటీసీ సభ్యురాలు ఇరువాడ సత్యవేణి, ఇతర నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా అల్లూరి జయంతి వేడుకలు

విశాలాంధ్ర-జీ.కే వీధి: బ్రిటీషర్ల గుండెల్లో దూసుకుపోయిన బాణం అల్లూరి అని జీ.కే వీధి మండల తహశీల్దార్ టి రామకృష్ణ అన్నారు. అల్లూరి సీతారామ రాజు 128వ జయంతి సందర్భంగా ఆయన తహశీల్దార్ కార్యాలయంలో అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు ని అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. అన్ని శాఖలకు మాతృ శాఖా అయిన రెవెన్యూ శాఖలో పనిచేస్తున్నందుకు గర్వపడి ప్రజలకు జవాబుదారిగా, ప్రజలు మెచ్చే అధికారులుగా పనిచేసి గుర్తింపు తెచ్చుకోవాలని సిబ్బందిని సూచించారు.ఈ కార్యక్రమంలో రిసర్వే డీటి దుమ్మంతి సత్యనారాయణ, సీనియర్ సహాయకుడు సాగిన చిన్నయ్యపడాల్,వీఆర్ఓలు, రెవెన్యూ సిబ్బంది,వీఆర్ ఏలు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా సైనికుల్లా పనిచేయాలి : అబ్జర్వర్ శివరామకృష్ణ

విశాలాంధ్ర-అరకులోయ: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా సైనికుల టిడిపి కార్యకర్తలు పనిచేయాలని అరకు అసెంబ్లీ నియోజకవర్గం అబ్జర్వర్ కరణం శివరామకృష్ణ అన్నారు. సుపరిపాలన-తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం అరకులోయకు విచ్చేసిన ఆయన స్థానిక ఉషోదయ రిసార్ట్స్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అరకు నియోజకవర్గం ఇంచార్జి ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సియ్యారి దొన్ను దొర ఆధ్వర్యంలో పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించేందుకు వీలుగా ఇప్పటినుండే సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి గెలుపే లక్ష్యంగా అభ్యర్థులను సంసిద్ధత చేయాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నట్లు ఆయన అన్నారు. గెలుపు గుర్రాలకే ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆయన అన్నారు. అరకులోయ ప్రాంతం గంజాయి కి మారు పేరుగా పేరొందిందని దీనిని రూపుమాపి పూర్వ వైభవం తీసుకురావడానికి తమ అధినేత చంద్రబాబు నాయుడు యువ నేత లోకేష్ కృషి చేస్తున్నారన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కూటమి నుంచి టిడిపి పార్టీకి టికెట్ కేటాయించి ఉంటే అరకు సీటు కైవాసం చేసుకునే వాళ్ళమని ఆయన అభిప్రాయపడ్డారు. 2029 ఎన్నికల్లో అరకు నియోజకవర్గంలో టిడిపి జెండా ఎగురవేస్తుందని ఆయన అన్నారు. అరకు నియోజకవర్గ ఇన్చార్జి, ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సియ్యారి దొన్ను దొర మాట్లాడుతూ, అరకు నియోజకవర్గంలో అబ్జర్వర్ గా కరణం శివరామకృష్ణను నియమించడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. నేరుగ్గా ప్రజా సమస్యలు తెలుసుకుని ప్రభుత్వంపై ప్రజలకు ఉన్న అభిప్రాయాలు ప్రజల వద్ద నుంచి తెలుసుకొని ప్రజలకు ఏం కావాలో తెలుసుకోవడానికి సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం పార్టీ అధిష్టానం రూపొందించడం జరిగిందన్నారు. అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.సూపర్ సిక్స్ పథకాలు విజయవంతంగా అమలు జరుగుతుందన్నారు. సుపరిపాలన తొలి అడుగు ద్వారా ప్రజలకు ఏం కావాలో తెలుసుకుని అభివృద్ధి చేయడమే తమ ప్రభుత్వ ధ్యేయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అరకులోయ, దుంబ్రిగూడ మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు ఆనంద్, గెన్ను, వెంకటరావు, పెట్టెలి రాము, గంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

8న ఆర్డీవో కార్యాలయం ఎదుట జరిగే ధర్నాను జయప్రదం చేయండి : సీపీఐ
ఇళ్ల స్థలాలు భూ సమస్యలపై ధర్నా కరపత్రం విడుదల

విశాలాంధ్ర-వీరఘట్టం: కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం పట్నంలో రెండు సెంట్లు,పల్లెల్లో మూడు సెంట్లు తక్షణమే పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు రూపాయలు ఇవ్వాలని కోరుతూ ఈనెల ఎనిమిదో తేదీ మంగళవారం ఉదయం శ్రీ కోటదుర్గమ్మ ఆలయం నుండి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ ధర్నా అనంతరం సబ్ కలెక్టర్ వారికి విజ్ఞాపన పత్రం అందజేస్తామని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బుడితి అప్పలనాయుడు శుక్రవారం పేర్కొన్నారు వీరఘట్టం మండలం సంత నర్సిపురం గ్రామంలో ధర్నాకి సంబంధించి కరపత్రం విడుదల చేశారు ఈ సందర్భంగా వివరాలను స్థానిక విలేకరులకు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంత నర్సిపురం గ్రామంలో 2008-09లో ఆ గ్రామంలో ఉన్న అన్ని వర్గాలకు సంబంధించిన పేదలను గుర్తించి 151 మందికి పట్టాలి ఇచ్చినప్పటికీ నేటికి భూములను లబ్ధిదారులకు అప్పజెప్పలేదని దీంతో కొంతమంది ఆ భూములను దౌర్జన్యంగా సాగు చేస్తున్నారని దీనిపై గత నెలలో స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేసినప్పటికీ తగు చర్యలు తీసుకోవడంలో తత్సారం జరుగుతున్న నేపథ్యంలో ఈనెల 8న పాలకొండ ఆర్డీవో కార్యాలయం వద్ద జరిగే కార్యక్రమంలో బాధిత లబ్ధిదారులు పాల్గొవాలని అప్పలనాయుడు పిలుపు నిచ్చారు. పై సమస్యలను సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడానికి జరుగుతున్న ధర్నాలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులైన గుజ్జల ఈశ్వరయ్య హాజరవుతున్నారని పై కార్యక్రమానికి ఇళ్ల స్థలాల సమస్య మరియు భూ సమస్యలపై జరుగుతున్న పోరాటంలో భాగంగా జరుగుతున్న పాలకొండ పట్నంలో శ్రీ కోదదుర్గమ్మ ఆలయం నుండి ఆర్డీవో కార్యాలయం వరకు జరుగు ర్యాలీలోన తదనంతర ధర్నాలో పేదలు పాల్గొవాలని అప్పలనాయుడు పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో సంత నర్సిపురం గ్రామానికి చెందిన గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

చిన్న బగ్గ కొండల్లో
ఏనుగుల గుంపు సంచారం

విశాలాంధ్ర-సీతంపేట: మండలం చిన్న బగ్గ కొండల్లో ఏనుగుల గుంపు శుక్రవారం సంచారం చేస్తుందని ప్రజలంతా అప్ర మత్తంగా ఉండాలని ఫారెస్ట్ బీట్ అధికారి బి దాలినాయుడు తెలిపారు. గత నెల రోజులకు పైగా ఏనుగులు సీతంపేట మండలంలో పులిపుట్టి, గోరపాడు, రేగుల గూడ, చిన్న బగ్గ కొండ ప్రాంతాల్లో సంచరిస్తున్నాయని, ఏనుగులు గుంపు కదలికలను ప్రతిరోజు అటవీశాఖ అధికారులు అంతా పర్యవేక్షించి ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించడం

అల్లూరి స్ఫూర్తితో ఆదివాసి హక్కులు పోరాటాలు ఉధృతం చేస్తాం

ఆదివాసి గిరిజన సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు చిన్నయ్య పదాల్

విశాలాంధ్ర-చింతపల్లి: అల్లూరి స్ఫూర్తితో ఆదివాసి హక్కుల పోరాటాలు ఉధృతం చేస్తామని ఆదివాసి గిరిజన సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు. బోనంగి చిన్నయ్య పదాల్ అన్నారు. అల్లూరి సీతారామరాజు 128వ జయంతి పురస్కరించుకొని శుక్రవారం స్థానిక హనుమాన్ జంక్షన్ లో ఉన్న అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చిన్నయ్య పదాల్ మాట్లాడుతూ అల్లూరిని స్మరించుకోవడం అంటే నీళ్లు, భూమి, అడవిని రక్షించుకోవడమేనని సూచించారు. అదే భూమి,అడవి, నీళ్లు, ఆదివాసుల కళ్ళముందే కరిగిపోతుంటే చూస్తూ ఎలా ఊరుకుంటామన్నారు. గిరిజనుల భూమికి రక్షణ కవచంగా ఉన్న 1/70 చట్టం పరిపాలిస్తున్న ప్రభుత్వానికి ప్రైవేట్ వ్యక్తులకు చుట్టాలుగా మారాయని, గిరిజన ప్రాంతంలో ఉన్న భారతదేశ అడవులను మోడీ ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు అప్పగిస్తుందని ఇప్పుడు హైడ్రో పవర్ ప్రాజెక్టుల పేరుతో నీరును కూడా తరలించుకు పోవాలని చూస్తుందని, అదే స్ఫూర్తిని అల్లూరి సీతారామరాజు 1922నుండి 24 వరకు బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా పోరాటం చేశారని గుర్తు చేశారు. ఆ పోరాటాలను స్మరించుకుంటూ గిరిజన యువత పోరాటం చేస్తుంటే ప్రభుత్వాలు ఏదైనా పోలీసులచే అణచివేస్తున్నారని, ఇది అల్లూరి సీతారామరాజుకు ఇచ్చిన స్ఫూర్తి అని అన్నారు. గిరిజన ప్రాంతంలో టూరిజం పేరుతో కార్పొరేట్ భూ దోపిడి. అరకు, పాడేరు, చింతపల్లి లాంటి ప్రధాన ప్రాంతాలలో కొనసాగుతుందని దీనిని ఎదుర్కోకపోతే భూమే అంతమయ్యే ప్రమాదం ఉందని గుర్తు చేశారు. పరిపాలిస్తున్న ప్రభుత్వాల విధానాల వల్ల గిరిజన ప్రాంతం ఆశించినంతగా అభివృద్ధి చెందలేదని నూతన జిల్లాలు ఏర్పాటుతో ఇంకా జిల్లాకి రావలసిన ఆదాయం ఉపాధి కల్పన ఏమీ లేదన్నారు. పెద్ద ఎత్తున గిరిజన నిరుద్యోగ యువత పెరుగుతుందని సుమారు అల్లూరి జిల్లాలో లక్ష మంది పైగా నిరుద్యోగులు ఉన్నారని చెప్పారు. చిన్నతర కుటీర పరిశ్రమలు ఏర్పాటుతోనే ఎంతో కొంత ఉపాధి దొరుకుతుందన్నారు. అంతకుముందు అల్లూరి విగ్రహాన్ని కడిగి పాలాభిషేకం చేశారు. నేషనల్ హైవే విస్తరణలో భాగంగా హనుమాన్ జంక్షన్ లో ఉన్న అల్లూరి విగ్రహాన్ని ఆర్ అండ్ బి బంగ్లా పక్క గోడలో పక్కన పెట్టడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ అధికారుల మీద చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు. పాంగి ధనుంజయ్. మండల కార్యదర్శి సాగిన చిరంజీవి. కిల్లో సింహాచలం. ఆటో యూనియన్ ప్రెసిడెంట్. రమణ. రవి. అశోక్. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

దుంబ్రిగుడలో బాలింతలకు పండ్లు పంపిణీ

దుంబ్రిగుడ: బ్రిటిష్ వారిని గడగడ లాడించి బ్రిటిష్ గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన మన్యం వీరుడు అగ్గి పిడుగు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలను మండల కేంద్రంలో అల్లూరి యువజన సేవా సంఘం మండల అధ్యక్షుడు కే. సూర్య ప్రకాష్, కార్యదర్శి నవ సూర్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అగ్గి పిడుగు అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అగ్గి పిడుగు అల్లూరి సీతారామరాజు చేసిన పోరాటాలపై తెలుగుదేశం పార్టీ అరకు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి ఎం. స్వామి కొనియాడారు. అనంతరం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బాలింతలు, చూలింతలకు, రోగులకు ఆరోగ్య అధికారి రాంబాబు చేతుల మీదగా అల్లూరి యువజన సేవా సంఘం పండ్లు పాలు రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అల్లూరి మండల యువజన సేవా సంఘం సభ్యులు అరుణ్ రాజ్, ఉదయ్ స్వరం, బాలరాజు, సురేంద్ర, అభిషేక్, అభి, వికాస్ రాజ్, అవినాష్, తదితరులు పాల్గొన్నారు.

అల్లూరికి సీఐ వినోద్ బాబు ఎస్సై వెంకటేశ్వరరావు నివాళి

చింతపల్లి : మన్య ప్రాంత ప్రజల కోసం ప్రాణాలు అర్పించిన మహనీయుడు, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు అని చింతపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం వినోద్ బాబు అన్నారు.విప్లవ వీరుడు, మన్య ప్రాంత ప్రజల ఆశాజ్యోతి అల్లూరి సీతారామరాజు 128వ జయంతి వేడుకలు శుక్రవారం చింతపల్లి లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ వెంకటేశ్వరరావు తో కలిసి స్థానిక పాత బస్టాండ్ కూడలిలో ఉన్న సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న వయస్సులోనే మన్య ప్రజలకు అండగా నిలచి, అల్లూరి సీతారామరాజు చేసిన సాయుధ పోరాటం, దేశ చరిత్రలో చిరస్థాయిగా నిచిపోతుందన్నారు.గిరిజనుల ఆత్మ గౌరవానికి అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప వీరుడు అల్లూరి సీతారామరాజు అని కొనియాడారు. అల్లూరి చూపిన బాటలో అందరూ నడవాలని, జీవితంలో సమస్యలను, ధైర్య సాహసాలతో ఎదుర్కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కిముడు కృష్ణమూర్తి, దూన బోయిన రమణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజుకి ఘన నివాళి

అనంతగిరి: మన్య వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా అనంతగిరి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ శెట్టి నీలవేణి ఆధ్వర్యంలో ఎంపీడీవో కె.ప్రభాకర్ కార్యాలయ సిబ్బంది పలువురు నాయకులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. స్వతంత్ర పోరాటంలో అల్లూరి స్ఫూర్తిని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏవో ఏ.వి.వి కుమార్,డిప్యూటీ ఎంపీడీవో పి. నర్సింగరావు, జూనియర్ అసిస్టెంట్ రాజమ్మ,సి ఓ సత్య, ఓఎస్ సావిత్రి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు పాగి అప్పారావు,వైఎస్ఆర్సిపి మండల ఉపాధ్యక్షుడు పాడి కృష్ణమూర్తి, మహిళా నాయకురాలు పైడితల్లి పాల్గొన్నారు.

అల్లూరి స్ఫూర్తితో అధ్యయనం చేయాలి...



బెలగాం: అల్లూరి సీతారామరాజు పోరాట స్ఫూర్తితో సమాజాన్ని యువత అధ్యయనం చేయాలని ప్రముఖ కవి, రచయిత గంటేడ గౌరునాయుడు మాస్టారు అన్నారు. ఈ మేరకు మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి సభను గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి పాలక రంజిత్ కుమార్ అధ్యక్షతన బైపాస్ రోడ్డులోని గిరిజన బాలుర కళాశాల వసతి గృహంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గౌరు నాయుడు మాస్టారు మాట్లాడుతూ గిరిజనులపై బ్రిటీషోలు చేసిన దాడులు, దౌర్జన్యాలపై చైతన్యం నింపి సాయుధ పోరాటం నడిపి బ్రిటీసు వారికి కంటి మీద కునుకు లేకుండా చేసిన గొప్ప వీరుడు అల్లూరి అని వివరించారు. సీనియర్ విలేఖరి పి. కొండలరావు మాట్లాడుతూ పోరాట ఫలితంగా వచ్చిన అవకాశం అందిపుచ్చుకుని బాగా చదువుకోవాలని సూచించారు. వసతి గృహ సంక్షేమ అధికారి కృష్ణమోహన్ మాట్లాడుతూ త్యాగుల కోసం తెలుసు కోవాలన్నారు. కె. మల్లేసు పాల్గొన్నారు. ముందుగా అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వందలాది మంది విద్యార్థులు పాల్గొన్నారు.

సీతంపేటలో మన్యం వీరునకు ఘన నివాళి

సీతంపేట: మండల కేంద్రంలో గల అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా అల్లూరి విగ్రహానికి ఆదివాసీ జేఏసీ నాయకులు పూలమాలవేసి ఆయనకు ఘనంగా జయంతి ఉత్సవాలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జేఏసీ సభ్యులు మాట్లాడుతూ ఆదివాసి హక్కులు కాపాడుతు బ్రిటిష్ వారు చేసినఅక్రమాలు,దౌర్జన్యాలు ఎదురుఎల్తూ ఆదివాసీలకు అండగా ఉంటూ ప్రాణమానాలను కాపాడారని భారతదేశానికి రక్షణగా నిలబడ్డారని తెలిపారు.ఈ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న జెఏసి సభ్యులు బిడ్డిక. రామ్మోహన్రావు, చిరంజీవులు, చంటి,సాయికుమార్, కాంతారావు తదితర ఆదివాసి నాయకులు పాల్గొనడం జరిగింది.

చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అల్లూరికి ఘన నివాళి

చింతూరు : చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అల్లూరి సీతా రామరాజు జయంతి సందర్భంగా చరిత్ర విభాగం అధ్వర్యంలో అల్లూరి సీతా రామరాజు జయంతి వేడుక నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రత్న మాణిక్యం ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థినీ,విద్యార్థులను ఉద్యేశించి మాట్లాడుతూ అప్పటి మద్రాసు ప్రెసిడెన్సీ లో ఉన్న విశాఖపట్నం జిల్లాలోని పాండ్రంకి గ్రామం లో1897 జూలై 4న క్షత్రియ కుటుంబంలో జన్మించిన అల్లూరి సీతా రామరాజు భారత దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని గిరిజన ప్రజల అభివృద్ధికి కృషి చేసి ఆనాటి బ్రిటిష్ సామ్రాజ్యమనే మహాశక్తినీ ఎదురొన్న గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతా రామరాజని తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ యం.శేఖర్ మాట్లాడుతూ అప్పటి మద్రాసు ప్రెసిడెన్సీ లో భాగంగా ఉన్న విశాఖపట్నం జిల్లాలోని ఆదివాసీ గిరిజన ప్రజల సంక్షేమం కోసం, వారి అభివృద్ధి కొరకు పోరాటం చేసిన గొప్ప మన్యం వీరుడు అల్లూరి సీతా రామరాజు అని తెలిపారు.చరిత్ర విభాగాధిపతి బి.శ్రీనివాసరావు మాట్లాడుతూ అల్లూరి సీతా రామరాజు అతి చిన్న వయసులోనే బ్రిటిష్ వారి తో పోరాడటానికి సిద్ధపడి తన ప్రాణాలను బలిదానం చేసిన సమరయోధుడని తెలిపారు. ఈకార్యక్ర మంలో అధ్యాపకులు డాక్టర్. వై.పద్మ,యస్.అప్పనమ్మ ,కె.శకుంతల, జి.హరతి, కె.శైలజ యం.రామ్ మోహన్‌రావు, జి.సాయి కుమార్, విద్యార్థులు, అధ్యాపక , అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

సతశాతం హాజరు తప్పనిసరి

జిల్లా విద్యాశాఖ అధికారి బ్రహ్మాజీరావు

విశాలాంధ్ర-దుంబ్రిగుడ: ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు సతశాతం నమోదయ్యేలా చూసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి బ్రహ్మాజీరావు అన్నారు. మండల కేంద్రంలోని శుక్రవారం విద్యాశాఖ కార్యాలయంలో ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగాఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉదయం 9:30 లోపు కచ్చితంగా ముఖ ఆదరిత హాజరు నమోదు కావాలన్నారు. బడి బయట పిల్లలు, బదేళ్ల పిల్లలను సతశాతం బడిలో చేర్పించాలన్నారు. ఆధార్ అప్లోడ్ తప్పక చేయాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి సుందర్రావు ,సిఆర్పిలు నాగేంద్ర, ఎమ్ఐసి నారాయణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

లచ్చయ్యపేట సచివాలయాన్ని ఆకస్మిక తనిఖీచేసిన జిల్లా గ్రామ పంచాయతీ అధికారి

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని లచ్చయ్యపేట సచివాలయాన్ని జిల్లా గ్రామపంచాయతీ అధికారి కొండలరావు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామంలో పలువీధులను సందర్శించి పారిశుధ్య పనులను పరిశీలించారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని పిలుపునిచ్చారు. ఆయనతోపాటు ఎంపిడిఓ ఎంఎల్ఎన్ ప్రసాద్, డిప్యూటీ ఎంపీడీఓ కుమార్ వర్మ,సెక్రటరీ సంతోష్ కుమార్, గ్రామపెద్దలు పాల్గొన్నారు.మండలంలోని బగ్గందొరవలస,పెదంకలం,కృష్ణరాయపురం, తామరఖండి, గాదెలవలస, పనుకు పేట తదితరగ్రామాల్లో పారిశుధ్యతొలగింపు, రక్షిత మంచినీటి పథకాలవద్ద పరిశుభ్రం చేయడం, గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలను నిర్వహించినట్లు పంచాయతీ కార్యదర్శులు తెలిపారు. అన్నిపంచాయతీల్లో తెల్లవారుజామునుండే ప్రతిరోజు కార్యక్రమాలను నిర్వహించడంలో పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. గ్రామాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దుకుంటే ఆరోగ్యాన్ని కాపాడుకున్నట్లని అధికారులు గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా క్లాప్ మిత్రులకు అందజేయాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

10న మెగా పేరెంట్ టీచర్ మీటింగ్

విశాలాంధ్ర-బెలగాం: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టిన మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ ను ఈనెల 10వ తేదీన నిర్వహించడం జరుగుతుందని డిఐఈఓ వై. నాగేశ్వరరావు తెలిపారు. ఇంటర్ విద్యా కమిషనర్ కృతిక శుక్ల ఆదేశాలనుసారం శుక్రవారం పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లాలోని అన్ని మేనేజ్మెంట్లకు చెందిన జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ లకు డిఐఈఓ నాగేశ్వరరావు అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లాలోని 83 జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ లు హాజరయ్యారు. ప్రతిష్టాత్మకమైన ఈ సమావేశంను 10వ తేదీ ఉదయం నుండి మధ్యాహ్నం వరకు మినిట్ టూ మినిట్ ఏ విధంగా నిర్వహించాలో ఆ కార్యక్రమ వివరాలను డిఐఈఓ నాగేశ్వరరావు జిల్లాలోని ప్రిన్సిపాల్ లకు వివరించారు. కళాశాల వద్ద ముందస్తుగా ఏర్పాటు చేయవలసిన ఏర్పాట్ల గురించి వివరించారు. ప్రభుత్వ, వివిధ సంక్షేమ, ప్రైవేటు మరియు కార్పొరేట్ అన్ని జూనియర్ కళాశాలలలోనూ ఈ మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ తప్పనిసరిగా నిర్వహించాలని తెలిపారు.

పరిశుభ్రత తోనే సంపూర్ణ ఆరోగ్యం

పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ

విశాలాంధ్ర-సీతంపేట: గ్రామపంచాయతీలో గత వారం రోజులుగా ప్రతి వీధిలో కూడా కాలువల్లో పూడికతీత పనులు జరుగుతున్నాయి. వ్యాధులు ప్రభలే కాలం గనుక ప్రతి ఒక్కరు కూడా వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ అంటువ్యాధులు బారినపడకుండా జాగ్రత్తలు తీసుకోవ లసిందిగా గ్రామపంచాయతీ ప్రజలందరికీ పరిశుభ్రత తోనే సంపూర్ణ ఆరోగ్యం అని అవగాహన కల్పించారు.సీతంపేట గ్రామ పంచాయతీ వరకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుటకు ప్రతిరోజు ఇంటింటి నుండి చెత్త సేకరణ మరియు కాలువల్లో పూడిక తీత పనులను చేస్తున్నామని గ్రామపంచాయతీ సర్పంచ్ ఆరిక కళావతి మరియు పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ ఆధ్వర్యంలో పారిశుధ్య పనులు జరుగుతున్నాయని తెలిపారు.

సీజనల్ వ్యాధుల పట్ల త్రాగునీరు వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి : ఎంపీపీ ప్రమీల

విశాలాంధ్ర-పాచిపెంట: వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధుల పట్ల ఆర్డబ్ల్యూఎస్ వైద్యాది కారులు అప్రమత్తంగా ఉండాలని ఎంపీపీ బి. ప్రమీల అన్నారు. మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం ఎంపీడీవో బి వి జె పాత్రో ఆధ్వర్యంలో ఎంపీపీ బి ప్రమీల అధ్యక్షతన శుక్రవారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఎంపీపీ ప్రమీల మాట్లాడుతూ గిరిజన గ్రామాలలో త్రాగునీరు దృష్ట్యా ఆర్డబ్ల్యూఎస్ అధికారులు వైద్యాధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. గిరిజన గ్రామాలలో వైద్య శిబిరాలు నిర్వహించి గిరిజన ప్రజలను చైతన్య పరచాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏఎంసీ చైర్మన్ ముఖి సూర్యనారాయణ మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎరువులను అందించాలని కోరారు. రైతులు దేవుళ్ళని వారికోసం మనమంతా అంకితభావంతో పనిచేసే రైతుల అవసరాలు తీర్చవలసిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. రైతులకు ముఖ్యంగా గిరిజన ప్రాంత రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎరువులను సరఫరా చేయాలని అన్నారు. తల్లికి వందనం పథకంలో ఎస్సీ ఎస్టీలకు 300 యూనిట్లు విద్యుత్ బిల్లుల వస్తున్నట్లు చూపించడంతో చాలామంది తల్లికి వందనం పథకానికి దూరమయ్యారని వైస్ ఎంపీపీ కోరిపల్లి ధనంజయ్ అన్నారు. పాంచాలి సర్పంచ్ గూడెపు యుగంధర్ మాట్లాడుతూ వర్షాకాలం దృష్ట్యా ప్రతి గ్రామంలో క్లోరినేషన్ దామల మందులతో పాటు ఫాగింగ్ చేపట్టాలని అన్నారు. తల్లికి వందనం ఉపాధ్యాయులు తల్లిదండ్రులు సచివాలయంలో నిర్వహించే గ్రీవెన్స్ కి ఫిర్యాదులు చేసి తమ సమస్యలను పరిష్కరించుకొని ఎంతమంది ఉంటే ఎంత మంది పిల్లలకు తల్లికి వందనం డబ్బులను అందుకోవాలని సర్పంచ్ యుగంధర్ కోరారు. కోటికి పెంట సర్పంచ్ ఎజ్జాడ అప్పలనాయుడు మాట్లాడుతూ కోటికి పెంట పరిధిలోగల కొత్తపేట గిరిజన గ్రామంలో నిర్మించిన రక్షిత మంచినీటి ట్యాంక్ ఫోటోలు పరిమితమైంది కానీ త్రాగునీరు అందడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బీ విజి పాత్రో వైస్ ఎంపీపీ లు ధనంజయ్ నారాయణమ్మ తో పాటు పలువురు ఎంపీటీసీలు సర్పంచులు పాల్గొన్నారు.

మీ పిల్లల భవిష్యత్ కు మీరే పునాది... ఆనందదాయకం

-చదువుకై చందాలు పోగేసి పాఠశాలను నిర్మించారు

- మాజీ ఉపముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర

విశాలాంధ్ర-సాలూరు: గ్రామంలో విద్యార్థుల భవిష్యత్ ను దృష్టిలో ఉంచుకుని గ్రామస్థులందరూ ఒకేతాటిని నిలిచి గ్రామంలో పాఠశాలకు తాత్కాలిక భవన నిర్మాణం చేపట్టడం ఆనందదాయకమని మాజీ ఉపముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర అన్నారు.గురువారం ఉదయం మండలం లో తోణాం పంచాయతీ మెట్టవలస లో గ్రామస్థులు స్వచ్ఛందంగా చందాలు పోగేసి నిర్మించుకున్న పాఠశాల తాత్కాలిక భవనాన్ని మాజీ ఉపముఖ్యమంత్రి రాజన్నదొర జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు.స్థానిక సర్పంచ్ మువ్వల ఆదయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం లో రాజన్నదొర మాట్లాడుతూ సాలూరు మండలం లో అత్యధికంగా ఉద్యోగులు ఉన్న గిరిజన గ్రామం మెట్టవలస అన్నారు.అటువంటి మెట్టవలసకు ఒకానొక దశలో పాఠశాల లేని పరిస్థితి ఏర్పడిందన్నారు.ఎంతో మందిని ఉద్యోగులగా తీర్చిదిద్దిన గ్రామంలోని ఆర్‌సిఎం పాఠశాల నిర్వహణ కష్టతరమవుతుందని,నిర్వహించలేక పాఠశాలను మూసివేస్తున్నామని అప్పటి ఆర్‌సిఎం ఫాథర్ ప్రభుత్వానికి విన్నవించారు.దీనితో గ్రామంలో పాఠశాల మూతబడింది.ఇటువంటి సందర్భంలో గ్రామ సర్పంచ్ ఆదయ్య సమస్యను అప్పుడు ఉపముఖ్యమంత్రి గా ఉన్న తన దృష్టికి తీసుకువచ్చారన్నారు.అప్పటి విద్యాశాఖ మంత్రి బొత్స సత్యన్నారాయణ కు సమస్యను వివరించి గ్రామానికి ఎంపిపి పాఠశాల మంజూరు చేయించానన్నారు. అంతేకాకుండా రూ.16 లక్షలు ప్రత్యేక నిధులను మంజూరు చేయించానని అదే సమయంలో ఎన్నికల కోడ్ రావడంతో టెండర్ ప్రక్రియ నిలిచిందన్నారు.నాటి నుండి నేటి వరకు టెండర్ ప్రక్రియ జరగకపోవడం శోచనీయమన్నారు.రాజకీయాలకు అతీతంగా గ్రామస్థులు అందరూ కలిసి విద్యార్థుల భవిష్యత్ కోసం నాలుగు లక్షల రూపాయలను చందాలను సేకరించి తాత్కాలిక భవనాన్ని నిర్మిం చడం ఆనందంగా ఉందన్నారు.విద్యా కమిటీ ఛైర్మన్ కొండగొర్రి సూర్యారావు మాట్లాడుతూ పాఠశాల భవనం శిధిలం కావడం తో గ్రామంలో ఉన్న జిసిసి డిపో లో పాఠశాలను నిర్వహించేవాళ్ళమన్నారు.జిసిసి డిపోలో రేషన్ ఇచ్చేందుకు వీలుగా పాఠశాలను ఖాళీ చేయమనడంతో నిర్వహణకు దిక్కుతోచని పరిస్థితి దాపురించింది.దీనితో గ్రామంలో కులమంతా సమావేశం ఏర్పాటు చేసుకొని ఉద్యోగులు గా స్థిరపడిన వారంతా ముందుకు రావడంతో ప్రతీ ఇంటికి 500, ఉద్యోగులు 2000, ఉపాధ్యాయులు 5000 చొప్పున చందాలు ఇవ్వడంతో సుమారు నాలుగు లక్షల రూపాయల వ్యయంతో పాఠశాలకు తాత్కాలిక భవనాన్ని నిర్మించుకున్నామన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగమణి మాట్లాడుతూ గ్రామస్థులు సహకారం మరువలేనిదని,విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పడం లో తామంతా వందశాతం ప్రయత్నం చేస్తామన్నారు. ఈ కార్యక్రమం విద్యార్థుల తల్లిదండ్రులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

వ్యక్తిగత విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోం...

మాజీ ఉపముఖ్యమంత్రి రాజన్నదొర....

నాలుగు పర్యాయాలు ఎమ్మెల్యేని అయినా ఏనాడు వ్యక్తిగత దూషణకు పాల్పడలేదు...

విశాలాంధ్ర-సాలూరు: రాజకీయాలలో హుందాగా ఉండాలే తప్ప దిగజారి వ్యక్తిగత విమర్శలు చేయకూడదని మాజీ ఉపముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర అన్నారు.శుక్రవారం తోణాం పంచాయతీ మెట్టవలసలో విలేఖరులతో మాట్లాడారు.నాలుగు పర్యాయాలు ఎమ్మెల్యే గా పనిచేసిన తాను ఏనాడు వ్యక్తిగత దూషణలకు పాల్పడలేదన్నారు.విధాన పరమైన నిర్ణయాలలో విభేదించి వ్యవస్థను,రాజకీయ పార్టీలను విమర్శించానే తప్ప వ్యక్తులను పార్టీ అధినేతలను దూషించలేదన్నారు.నియోజకవర్గం లో ఏనాడు లేని విష సంస్కృతి ఇటీవల కనిపిస్తుందన్నారు.వ్యక్తిగత దూషణలకి పాల్పడుతున్నారని ఈ విధానం సరికాదన్నారు.నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని హితవు పలికారు.వ్యక్తిగతంగా విమర్శిస్తే ఇకనుండి మెతకవైఖరి ఉండదని దీటుగా జవాబు ఇస్తామన్నారు. ఇంతవరకు సంయమనం పాటించామని ఇకనుండి ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడతామన్నారు. సాధారణంగా ప్రతిపక్షం,అధికారపార్టీ పై బురద జల్లుతుందని కానీ అధికారపక్షం అధికారం చేపట్టి పదమూడు నెలలు అవుతున్న అభివృద్ధి చేయడం చేతకాక ఇంకా ప్రతిపక్షం బురదజల్లుతుందన్నారు.ఎన్నికల ముందు ఏది అడిగిన రెండు మూడు నెలల్లో పూర్తిచేస్తామని హామీ ఇచ్చి అధికారం చేపట్టి పదమూడు నెలలు అవుతున్న పట్టనట్లు వ్యవహరించడం సరికాదన్నారు.నియోజకవర్గం లో రహదారులు,ఆసుపత్రులు,వంతెనల నిర్మాణాలన్నీ గత ప్రభుత్వం లో మంజూరు అయిన నిధులతో నిర్మించినేవనని కూటమి ప్రభుత్వం వచ్చాక నిధులు కేటాయించలేదన్నారు.పెద్దవలస లో పాఠశాల భవన నిర్మాణాన్ని ఎన్నికల ముందు రాజకీయంగా వాడుకున్న తేదేపా వారు అధికారం లోకి వచ్చి ఏడాది దాటిన నిర్మాణ ప్రక్రియను ఎందుకు ప్రారంభించలేదని ప్రశ్నించారు.ప్రభుత్వం అనేది నిరంతర ప్రక్రియ అని ఎవరు అధికారం లోఉంటే వాళ్ళే అభివృద్ధి చేయడానికి అవకాశం ఉంటుందన్నారు.అధికారం లో ఉన్న కూటమి పార్టీవారు అభివృద్ధి చేయకుండా గత ప్రభుత్వం పై విమర్శించడం తగదన్నారు.నియోజకవర్గం లో కొత్తవలస,మెట్టవలస,దబ్బగెడ్డ లలో ఎయిడెడ్ పాఠశాలలు మూతపడితే ప్రత్యేక శ్రద్ధ కనబరిచి వాటిని ఎంపిపి పాఠశాలలగా మార్చడమే కాకుండా భవన నిర్మాణానికి కలెక్టర్ సహకారంతో ప్రత్యేక నిధులు మంజూరు చేయించానన్నారు. అప్పుడు మంజూరైన నిధులకు నేటికీ టెండర్ ప్రక్రియ జరపకపోవడం శోచనీయమన్నారు.కూలి చేసుకొని జీవించే గిరిజనులు తమ పిల్లల భవిష్యత్ కోసం చందాలు పోగేసుకొని పాఠశాల భవనాలను స్వచ్ఛందంగా నిర్మించుకోవల్సిన దుస్థితి కూటమి ప్రభుత్వం లో ఏర్పడిందని విమర్శించారు.తోణాం గ్రామంలో సిసిరోడ్డును మంత్రి సంధ్యారాణి ప్రారంభోత్సవం చేసినప్పుడు మెట్టవలస వాసులు పాఠశాల భవనాన్ని నిర్మించాలని కోరగా వారం రోజులలో నిర్మాణ పనులు జరుగుతాయని చెప్పారని గుర్తుచేశారు.మంత్రి హామీ ఏమయింది ప్రశ్నించారు.ఈ కార్యక్రమం లో ఆయనతో పాటు గిరిజన గ్రామాల సర్పంచ్ లు, ఎంపిటిసి లు,సీనియర్ నాయకులు దండి శ్రీనివాసరావు, సువ్వాడ రామకృష్ణ, నెమలిపట్ట కళ్యాణ్,తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఏకరూప దుస్తులు అందజేత

జడ్పీ హైస్కూల్ హెచ్ లక్ష్మణ్ కుమార్

విశాలాంధ్ర-చింతపల్లి: ప్రభుత్వం అందజేస్తున్న ఏకరూప దిస్తులను (యూనిఫాం లను) విద్యార్థినీ, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యులు లక్ష్మణ కుమార్ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల విద్యార్థులకు ఉచితంగా అందజేస్తున్న ఏకరూప దుస్తులను ప్రతి ఒక్కరు సద్విని యోగం చేసుకోవాలని ఆయన సూచించారు. విద్యార్థి దశ లోనే ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని వాటిని సాధించేందుకు ప్రతి విద్యార్థి చదువు పట్ల ఆసక్తి కనబరచాలన్నారు. ప్రణాళికా బద్ధంగా లక్ష్యమును ఏర్పరచు కోవాలని, అప్పుడే అనుకున్న లక్ష్యాలు అందుపు చ్చుకోవచ్చనని అన్నారు.. కార్యక్రమంలో హైస్కూల్ ఉపాధ్యా యులు చిట్టి నాయుడు, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సన్మానం, సత్కారం అవసరం లేదు....

విద్యా, వైద్యం, ఉపాధి కావాలి: గిరిజన సంక్షేమ సంఘం

విశాలాంధ్ర-బెలగాం : మాకు సన్మానం, సత్కారం అవసరం లేదని, విద్యా, వైద్యం, ఉపాధి, అడవి పై హక్కులు కావాలని గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తాడంగి సాయిబాబు పాలక రంజిత్ కుమార్ లు అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేసారు. కేంద్ర ప్రభుత్వం "జన్ జాతీయ గౌరవ్ వర్ష "(జెజెజివి) పేరిట గిరిజన అభ్యున్నతి కోసం కృషి చేసిన వారిని గుర్తించి సన్మానం, సత్కారాలు చేస్తామని అందుకోసం పార్వతీపురం ఐటిడిఎలో సమావేశం ఏర్పాటుకు తమ సంఘం హాజరు కావడంలేదని తెలిపారు. స్వాతంత్రం వచ్చింది ఇన్నేళ్లు గడిచినా నేటికీ గిరిజన ప్రజలకు నాణ్యమైన విద్య, వైద్యం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేసారు. ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కనుమరుగయ్యే పరిస్థితి వచ్చిందని వివరించారు. అడవిపై హక్కు లేకుండా చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుట్రలు చేస్తున్నాయని విమర్శించారు. 1/70 చట్టం రద్దుకు యత్నిస్తున్నాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అటవీ హక్కుల చట్టం తెచ్చి పోడు భూములకు పట్టాలు ఇస్తే బిజెపి ప్రభుత్వం అడవులను "కార్పొరేట్ సంస్థలకు అటవీ సంపదను దోచి పెట్టేందుకు పూనుకుంటుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సన్మానం, సత్కారం పేరుతో మోసం చేస్తున్నారని జీవో నెంబర్ 3 లేకుండా రాష్ట్ర ప్రభుత్వం డిఎస్సీ నిర్వహించి గిరిజనులకు అన్యాయం చేసిందన్నారు. గిరిజన విద్యార్థులు ఏటా చనిపోతున్నా గిరిజన ఆశ్రమాల్లో వైద్య సిబ్బందిని నియమించడం లేదన్నారు. ఇటువంటి అనేక కారణాల రీత్యా ఈ సమావేశానికి తమ సంఘం వెళ్లడం లేదని వారు వివరించారు.

ఇంటింటికీ సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

తెదేపా సీనియర్ నాయకుడు లక్ష్మయ్య

విశాలాంధ్ర-చింతపల్లి: సుపరిపాలనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం చేపట్టిన తొలి అడుగు కార్యక్రమం, లమ్మసింగి పంచాయతీలో శుక్రవారం ఆ పార్టీ సీనియర్ నాయకుడు కిముడు లక్ష్మయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ క్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఇంటింటికీ వెళ్లి, కేవలం ఏడాది కాలంలోనే కూటమి ప్రభుత్వం ప్రజల జీవితాల్లో తెచ్చిన సానుకూల మార్పులను, అమలు చేస్తున్న విప్లవాత్మక సంక్షేమ పథకాలను వివరంగా తెలియజేశారు. ప్రజల గుండెల్లో బలంగా నాటుకుపోయే రీతిలో, కూటమి పాలన ప్రజల ఆశలను ఏ విధంగా నిజం చేస్తుందో స్పష్టం చేశారు.ఈ కీలకమైన ప్రచార కార్యక్రమంలో చింతపల్లి మండల నాయకులు, రాజారావు, గ్రామ కమిటీ అధ్యక్షులు సోమలింగం పడాల్, బూత్ ఇంచార్జ్ సుర్ల లోవరాజు, చింతపల్లి టీడీపీ ఇంచార్జ్ మహేంద్ర, బాలకృష్ణ.తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ వెల్ఫేర్ గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర-పార్వతీపురం: జిల్లా పోలీసుశాఖలో వివిధ హెూదాల్లో పనిచేస్తున్న పోలీసు అధికారులు,సిబ్బంది సమస్యల పరిష్కారానికి, సంక్షేమానికి ముఖ్యప్రాధాన్యతనిస్తూ సిబ్బంది యొక్క వృత్తిపరమైన, ఆరోగ్యపరమైన, వ్యక్తిగతమైన పలు సమస్యలను పరిష్కరించటానికి జిల్లా పోలీస్ కార్యాలయం నందు, జిల్లాఎస్పీ మాధవ్ రెడ్డి శుక్రవారం పోలీస్ వెల్ఫేర్ గ్రీవెన్స్-డే ను నిరచారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని పోలీస్ సిబ్బంది పాల్గొని వారికి ఉన్న సమస్యలను ఎస్పీకి స్వయంగా విన్నవించుకున్నారు. పోలీస్ సిబ్బంది విన్నవించుకున్న సమస్యలను ఎస్పీకూలంకుషంగావిని, విన్నపాలను పరిశీలించి సత్వర పరిష్కారంకు అవకాశం వున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిసి సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

అల్లూరి పోరాటాలు మనందరి కి స్ఫూర్తి దాయకం

విశాలాంధ్ర-రంపచోడవరం : భారతదేశ స్వాతంత్రం బ్రిటిష్ వారిపై పోరాటం చేసిన విప్లవ వీరుడుకి మనమందరం ఎప్పటికప్పుడు గుర్తుంచుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఐటీడీఏ సమావేశము హాలులో విప్లవ వీరుడు కీర్తిశేషులు అల్లూరి సీతారామరాజు 128వ జయంతిని పురస్కరిం చుకొని అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్రం కోసం బ్రిటిష్ వారిని భారతదేశం నుండి తరిమి వేసే విధంగా గిరిజన ప్రాంతాల్లోని గిరిజనుల సహాయంతో బ్రిటీష్ వారిపై పోరాటం చేసిన అల్లూరి సీతారామరాజు వారికి దేశ ప్రజలంతా ఎప్పటికప్పుడు గుర్తుంచుకునే బాధ్యత మన అందరిపై ఉందని ఆయన అన్నారు. అల్లూరి సీతారామరాజు ఎక్కువగా ఈ గిరిజన ప్రాంతంలోనే ఉండి బ్రిటిష్ వారిపై పోరాటం చేయుటకు ఈ ప్రాంత గిరిజనులతో సమావేశాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. బ్రిటీష్‌కాలంలో ఈ ప్రాంత పోలీస్ స్టేషన్లపై అల్లూరి సీతారామరాజు ఎటాక్ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. అల్లూరి సీతారామరాజు ఈ ప్రాంత గిరిజనులతో మమేకమై గిరిజనులు పెట్టే ఆహారం తీసుకుంటూ బ్రిటిష్ వారిని గడగడ లాడించిన ఏకైక విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు వారని ఆయన తెలిపారు. అల్లూరి సీతారామరాజు జులై 4వ తేదీ 1897 సంవత్సరంలో జన్మించారని ఆయన తెలిపారు. అల్లూరి సీతారామరాజు బ్రిటిష్ వారిపై పోరాటం చేసినందుకు గాను ఎప్పటికప్పుడు గుర్తించుకునే విధంగా ఈ జిల్లాకి అల్లూరి సీతారామరాజు జిల్లాగా నామకరణం చేయడం జరిగిందని ఆయన అన్నారు. అదేవిధంగా అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రుక్మాండయ్య ఏపీఓ జనరల్ డి ఎస్ వి రమణ, ఏజెన్సీ డీఈవో వై. మల్లేశ్వరరావు,పి హెచ్ ఓ దేవదానం, సహాయక గిరిజన సంక్షేమ శాఖ అధికారులు కృష్ణమోహన్, జల్లి శంభుడు, మండల విద్యాశాఖ అధికారులు ఎమ్మెస్ నారాయణ, తాతబ్బాయి, గిరిజన సంక్షేమ శాఖ సూపర్డెంట్లు బి కిషోర్ , రాజారెడ్డి, ప్రధానోపాధ్యాయులు యం.కరుణ విలాస్, ప్రసాద్, ఎస్ఓ మార్తమ్మ, ఐటీడీఏ మేనేజర్ బి. రాజు, సీనియర్ అసిస్టెంట్లు , శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, చక్రధర్, రాజన్ పుష్పాలతో నివాళులర్పించారు. కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ సూపర్డెంట్ బి. కిషోర్, చక్రధర్, కె. రాజారెడ్డి, ,గురుకులం సెల్ నాగేంద్ర, సి హెచ్. సోమిరెడ్డి, పి.లక్ష్మీరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అడిషనల్ ఎస్పీ ఆఫీసులో ఘనంగా అల్లూరి సీతా రామరాజు జయంతి వేడుకలు

విశాలాంధ్ర-చింతూరు: అల్లూరి సీతా రామరాజు జయంతి సందర్భంగా స్థానిక ఎడిషనల్ ఎస్పీ ఆఫీసులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పి పంకజ్ కుమార్ మీనా మాట్లాడుతూ అప్పటి మద్రాసు ప్రెసిడెన్సీ లో ఉన్న విశాఖపట్నం జిల్లాలోని పాండ్రంకి గ్రామం లో1897 జూలై 4 వ తేదీన క్షత్రియ కుటుంబంలో జన్మించిన అల్లూరి సీతా రామరాజు భారత దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని గిరిజన ప్రజల అభివృద్ధికి కృషి చేసి ఆనాటి బ్రిటిష్ సామ్రాజ్యమనే మహాశక్తినీ ఎదురొన్న గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతా రామరాజని తెలిపారు. సీఐ తెల్లం దుర్గాప్రసాద్ మాట్లాడుతూ అప్పటి మద్రాసు ప్రెసిడెన్సీ లో భాగంగా ఉన్న విశాఖపట్నం జిల్లాలోని ఆదివాసీ గిరిజన ప్రజల సంక్షేమం కోసం, వారి అభివృద్ధి కొరకు పోరాటం చేసిన గొప్ప మన్యం వీరుడు అల్లూరి సీతా రామరాజు అని తెలిపారు. ఎస్సై రమేష్ మాట్లాడుతూ తూర్పు గోదావరి, విశాఖపట్నం, పశ్చిమగోదావరి జిల్లాల్లో చురుకుగా పాల్గొని బ్రిటిష్ వారిని గడగడ లాడించారని పేర్కొన్నారు. అతి చిన్న వయసులోనే ప్రాణాలర్పించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

విప్లవ వీరునికి ఘన నివాళి

ఎంపీపీ అనూష దేవి, జడ్పీటిసి బాలయ్య, సర్పంచ్ పుష్పలత

విశాలాంధ్ర-చింతపల్లి: విప్లవ వీరుడు, అల్లూరి సీతారామరాజు 128వ జయంతిని పురస్కరించుకొని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన అల్లూరి జయంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంపీపీ కోరాబు అనూష దేవి, జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య, సర్పంచ్ దురియా పుష్పలతలు మండల పరిషత్ అధికారులు ఉద్యోగులతో కలసి అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అల్లూరి పోరాట స్ఫూర్తి మరువలేనిది అన్నారు. ఈ ప్రాంత ప్రజల కోసం ప్రాణాలర్పించిన మహనీయుడు అల్లూరి అన్నారు. ఆయన పేరిట ఈ ప్రాంతానికి అల్లూరి జిల్లాగా నామకరణం చేయడం సంతోషకరమన్నారు.ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యుడు షేక్ నాజర్ వల్లి, ఎంపీటీసీలు జయలక్ష్మి, రూతు, డిప్యూటీ ఎంపీడీవో సీతామహాలక్ష్మి, సీనియర్ అసిస్టెంట్ రామారావు, పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్తు సిబ్బంది పాల్గొన్నారు.

రంపచోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా 128 వ అల్లూరి జయంతి వేడుకలు

విశాలాంధ్ర-రంపచోడవరం : ప్రభుత్వ డిగ్రీ కళాశాల మరియు కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో ఈ రోజు అల్లూరి సీతారామరాజు 128 జయంతి వేడుకలు ను ఘనంగా నిర్వహించారు. ముందుగా కళాశాల ఆవరణలో ఉన్న అల్లూరి సీతారామరాజు విగ్రహని కి పలువురు పూల మాలలు వేసి నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు వి నాగ వీరభద్రరావు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు యొక్క గొప్పతనాన్ని కొనియాడారు. కళాశాల సి పి డి సి సెక్రటరీ వాసు మాట్లాడుతూ కళాశాల కు పూర్వ విద్యార్థుల సహకారం ఎప్పటికీ ఉంటుందనీ తెలియజేశారు. కళాశాల యందు అల్లూరి జయంతి పురస్కరించుకొని నిర్వహించిన వ్యాస రచన, వక్తృత్వ, పోస్టర్ ప్రదర్శన పోటీల విజేతలకు బహుమతులు ప్రిన్సిపాల్ వసుధ ఆధ్వర్యంలో ప్రధానం చేశారు. ఈ కార్యక్రమాన్ని డిపార్ట్మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ మరియు డిపార్ట్మెంట్ ఆఫ్ పొలిటికల్ సైన్స్ సంయుక్తంగా నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల పూర్వ విద్యార్థులు, అధ్యాపకులు, అధ్యాపేకతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వం ద్వారా అందే పథకాలు వివరాలను 'మై టిడిపి అప్' లో ...

విశాలాంధ్ర- జి.మాడుగుల: మండల కేంద్రంలో శుక్రవారం పెదలంక గ్రామంలో"తొలి అడుగు నంవరిపాలన''ఒక సంవత్సరం కూటమి ప్రభుత్వం పూర్తి చేసుకున్నందున 'సూపర్ సిక్స్'పథకాల్లో భాగంగా డోర్ టు డోర్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాడేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ,తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ గిడ్డి ఈశ్వరి పాల్గొన్న కార్యక్రమంలో ప్రతి ఇంటికి వెళ్లి వారికున్న సమస్యలు తెలుసుకొని ప్రభుత్వం ద్వారా అందే పథకాలు వివరాలను "మై టిడిపి అప్ "లో పొందుపరిచి అమరావతికి పంపడం జరుగుతుందని ఆమె తెలిపారు. అంతేకాకుండా ప్రతి సమస్య పరిష్కారానికి కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పార్టీలు, కులాలు, మతాలు చూడకుండా అందరికీ న్యాయం చేస్తామని చెప్పారు.అలాగే ప్రతి ఇంటికి వెళ్లి వారి యొక్క సమస్యలను తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వంతల కొండలరావు ప్రధాన కార్యదర్శి కిముడు కళ్యాణం,పాటి భీమ్ బాబు,సమరెడ్డి నాగబ్బాయి, కొండపల్లి పిన్నయ్య, వంజరి చిరంజీవి నాయుడు, గబ్బాడి శాంతి కుమారి ,కే. బీంబాబు, కె .శ్రీను ,కూడా వివిఎస్ ప్రసాద్ ,ఎస్. వెంకట రమణ, ఎల్.సత్యనారాయణ ఆర్. కొండబాబు,వి. రమణమూర్తి ,బూత్ ఇంచార్జీలు ,కేఎస్ఎస్ సభ్యులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలి

విశాలాంధ్ర-చింతపల్లి: ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని ఎస్ ఐ వెంకటేశ్వర రావు అన్నారు. అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్, చింతపల్లి ఏ ఎస్ పి నవజ్యోతి మిశ్రాల ఆదేశాల మేరకు చింతపల్లి సర్కిల్ ఇన్స్ పెక్టర్ ఎం వినోద్ బాబు సూచనలతో స్థానిక హనుమాన్ కూడలిలో శుక్రవారం వాహనాల తనిఖీల కార్యక్రమం నిర్వహించారు. అదే క్రమంలో అనుమానితుల వివరాలతో పాటు వాహనాల రికార్డు లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, అలాగే డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు వాహనాలకు సంబంధించిన అన్ని రికార్డులు ఖచ్చితంగా ఉండాలలని సూచించారు. అదే క్రమంలో చింతపల్లి మీదుగా ఇతర ప్రాంతాలకు వెళుతున్న అన్ని రకాల వాహనాలను ఆపి, తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-దుంబ్రిగుడ: సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని ఎస్ ఐ పాపి నాయుడు అన్నారు. మండల కేంద్రంలోని శుక్రవారం ఎస్ఐ పాపినాయుడు ఆధ్వర్యంలో కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలలో విద్యార్థినిలకు సీజనల్ వ్యాధుల పట్ల, మహిళల భద్రతల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం కురుస్తున్న వర్షాల కారణంగా పలు వ్యాధులు సోకే ప్రమాదం ఉంటుందని, దీనిపై ప్రతి ఒక్కరు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడులపై దృష్టి పెట్టుకొని ప్రతి మహిళ, చదువుతున్న విద్యార్థినిలు తగు జాగ్రత్తలు తీసుకొని దూర ప్రాంతాలకు ప్రయాణించాలన్నారు. ఒంటరిగా బయట ఉన్నప్పుడు తెలియని అపరిచితులు పలకరించిన వారిపై అనుమానం వచ్చిన తక్షణమే యాప్ ద్వారా, చరవాణి ద్వారా గాని పోలీసులకు, వారి వారి యొక్క బంధుమిత్రులకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపాల్ భవాని, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం మరొకరికి ప్రాణదానం

జనసేన యువజన నాయకులు వీరేంద్ర కుమార్, శ్రీనివాస్

విశాలాంధ్ర-చింతపల్లి: రక్తదానం మరొకరికి ప్రాణదానమని జనసేన మండల యువజన నాయకులు సుర్ల వీరేంద్ర కుమార్, గాజుల శ్రీనివాస్ అన్నారు. స్వర్గీయ వంగవీటి మోహన్ రంగా జయంతిని పురస్కరించుకుని చింతపల్లి లో శుక్రవారం విశాఖపట్నం క చెందిన ఫస్ట్ బ్లడ్ బ్యాంక్ సౌజన్యంతో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా 50 యూనిట్లకు పైగా ప్రస్తుతాన్ని సేకరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్తదానం మరొకరికి ప్రాణదానమని, ఇటువంటి రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేయడం ద్వారా యువత ఉత్సాహంగా ముందుకు వచ్చి రక్తదానం చేయడం జరుగుతుందన్నారు. దీనివలన మరి ఎంతో మందికి అత్యవసర సమయంలో అవసరమైన రక్తాన్ని అందించడం జరుగుతుందని, ఆసక్తి గల ప్రతి ఒక్కరూ రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బోనంగి చిన్నయ్య పడాల్, పాంగి ధనుంజయ్, సాగిన చిరంజీవి, వసుపులేటి వినాయకరావు, మోసాడ రాము, పైలా శ్రీనివాసరావు, తరుణ్, చిన్న, గడ్డం నాని, బందారు నాయుడు ,తాడి రమణ, జోగి, అధిక సంఖ్యలో రక్త దాతలు పాల్గొన్నారు.

గంజాయి కేసుల్లో ముద్దాయిలుగా ఉన్న నేరస్థులకు కౌన్సిలింగ్

విశాలాంధ్ర-మోతుగూడెం: శుక్రవారం సాయంత్రం డొంకరాయి పోలీస్ స్టేషన్ పరిధిలో నివసిస్తూ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మరియు వివిధ పోలీస్ స్టేషన్లలో ఎన్ డి పి ఎస్ చట్టం కింద నమోదైన కేసుల్లో ముద్దాయిలుగా ఉన్న పాత నేరస్తులకు డొంకరా ఎస్సై శివకుమార్ కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్డిపిస్ చట్టం కింద కేసు నమోదు అయితే పోలీస్ స్టేషన్లో సస్పెక్ట్ షీట్ ఓపెన్ చేసి వారిపై నిఘా ఉంచుతామని తెలిపారు. పిట్ ఎం డి పి ఎస్ చట్టం ప్రకారం ఒక వ్యక్తి ఒకసారి ఎన్డిపిఎస్ చట్టం కింద అరెస్ట్ అయ్యి రెండోసారి ఎండిపీఎస్ చట్టం కింద కేసు నమోదు అయితే ఎటువంటి కారణాలు లేకుండానే ఆ వ్యక్తిని ఒక సంవత్సరం పాటు జైలులో పెట్టే అధికారం పోలీసులకు ఉందని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం మాదకద్రవ్యాలను నిర్మూలించడానికి ఈగల్ అనే కొత్త శాఖను తీసుకువచ్చి గంజాయి వంటి మాదక ద్రవ్యాలను అరికట్టే విధంగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఎన్ డి పి ఎస్ చట్టం ప్రకారం కేసులో ముద్దాయిగా ఉంటే ఆస్థులు సైతం జప్తు చేయడం జరుగుతుందని అన్నారు.

గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి తెలుసుకోవాలి

సీలేరు ఎస్సై రవీంద్ర



విశాలాంధ్ర-సీలేరు: విద్యార్థినీలు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి తెలసుకోవాలని జాగ్రత్త పడాలని సీలేరు ఎస్సై రవీంద్ర అన్నారు. శుక్రవారం సీలేరు బాలికల పాఠశాల విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. శక్తి యాప్, పోక్సో వంటి ప్రత్యేక చట్టాల గురించి వివరించారు. అలాగే గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి, బాల్య వివాహాల వల్ల వచ్చే సమస్యలను గూర్చి వివరించారు. బాలికలు ఎప్పుడూ జాగ్రత్తగా ఉండాలని చక్కగా చదువుకొని మంచి భవిష్యత్ కోసం ప్రణాళికలు తయారు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మన్యం వీరుడు అల్లూరి జయంతి వేడుకలు

విశాలాంధ్ర-జీ.కే వీధి : మండల కేంద్రంలో వైసీపీ మండల అధ్యక్షులు కంకిపాటి గిరిప్రసాద్,ఎంపీపీ బోయిన కుమారి ఆధ్వర్యంలో 128వ అల్లూరి సీతారామరాజు జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు గిరిప్రసాద్ మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో భాగంగా బ్రిటిష్ పాలకుల నిరంకుశ పాలన కు వ్యతిరేకంగా ఆదివాసీ గిరిజన ప్రజల పక్షాన ఎంతో వీరోచితంగా పోరాడి తన ప్రాణాన్నే అర్పించిన మహా ఉద్యమ నేత మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు ని స్మరించారు.అల్లూరి ఆశయాలు కోసం కృషి చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ పిఎసిఎస్ చైర్మన్ వంతల అరుణ్ కుమార్, వైసీపీ సీనియర్ నాయకులు కంకిపాటినారాయణ, వంతల చంటిబాబు,పాతూని లక్ష్మణ్,బొబ్బిలి వెంకట్రావు,కాకరి కేశవ్,దేశగిరి శంకర్,కంకిపాటి శ్రీరాములు, కొర్ర రాంబాబు,తదితరులు పాల్గొన్నారు.

సెల్ సిగ్నల్స్ సిగ్నల్స్ ఇవ్వండి లేదా టవర్లన్నా పీకేయండి ...

విశాలాంధ్ర-వి.ఆర్.పురం: అల్లూరి సీతారామరాజు జిల్లా మండల పరిధిలో దాదాపు ఏడు బి.ఎస్.ఎన్.ఎల్ సిగ్నల్ టవర్లు ఒక ఎయిర్టెల్ టవర్ దానిలో జియో ఉన్నా... సిగ్నల్స్ లేక మండల ప్రజలు నానా ఇబ్బంది పడుతున్నారని మండల సిపిఎం పార్టీ కార్యదర్శి పులి సంతోష్ కుమార్ అన్నారు. అసలే గోదావరి వరదలు వచ్చే సమయం ఆసన్నమైంది. ఈ సమయంలో గోదావరి వరద నీటి పెరుగుదల తగ్గుదల విషయాలపై ప్రజలు ఆందోళనలో ఉంటారు. ఈ సమయంలో ఈ ప్రాంతం మొత్తం సెల్ సిగ్నల్స్ ఫుల్లుగా కనబడుతున్నాయి . అయినా ఫోను వినబడదు. నెట్ అయితే పొద్దాక తిరుగుడే..తిరుగుడు .ఫోన్ పే ,గూగుల్ పే ఏవీ పనిచేయవు.ఇలాంటి సమయంలో ఈవిధంగా ఫోన్ సిగ్నల్స్ పనిచేయకపోవడం వల్ల మండల ప్రజానీకం అయోమయంలో ఉన్నారని అన్నారు.కనీసం సెల్ టవర్ క్రింద కూర్చున్నా సిగ్నల్స్ పనిచేసే పరిస్థితి లేదు.ప్రభుత్వ కార్యాలయాలు సైతం నెట్ పనిచేయక ఉద్యోగస్తులు నానా ఇబ్బందులు పడుతున్నారు.టవర్లు పెట్టిన కంపెనీలు వాటికి బాధ్యులను ఇక్కడ ఉంచకపోవడం ఏమిటి అని దీనికి ఎవరు బాధ్యత వహిస్తారని అన్నారు..సెల్ సిగ్నల్స్అన్నా....ఇవ్వండి .లేదా టవర్లు అన్నా తీసివేయండి పనిచేయని సెల్ ఫోన్ టవర్స్ తో ప్రజల జేబులకు నెల నెలా చిల్లు పడటం తప్ప ఉపయోగం ఏమిటని అన్నారు. సిగ్నల్స్ ఇవ్వకపోతే త్వరలోనే అన్ని టవర్ల వద్ద భారీ ఎత్తున మండల వ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు సోయం చినబాబు, ఎంపీటీసీ పూనెం.ప్రదీప్ కుమార్ మండల కమిటీ సభ్యులు పొడియం శ్రీరామమూర్తి పంకు సత్తిబాబు , గుండుపూడి లక్ష్మణరావు వడ్లది రమేష్ , పులి. బొజ్జి.తొండం. రాజు.సీరపు తాతబాబు, కమ్మ చిచ్చు సత్యనారాయణ ,కారం సుందరయ్య తుర్రం బాబురావు, కారం సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

పోలవరం నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

విశాలాంధ్ర-వి. ఆర్.పురం: అల్లూరి సీతారామరాజు జిల్లా , రంపచోడవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల పోలవరం నిర్వాసితులు శుక్రవారం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి ని కలసి పోలవరం నిర్వాసితల ప్రధాన సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అంద చేశారు. అనంతరం టీడిపి నాయకులు మాట్లాడుతూ ప్రతి నిర్వాసిత కుటుంబానికి పెరిగిన ధరలకు అనుగుణంగా ఆర్ అండ్ ఆర్ నష్టపరిహారం 12 లక్షల రూపాయలు ఇవ్వాలి. నిర్వాసితులు కోరుకున్నచోట పునరావాసం ఇల్లు కట్టించి మౌలిక సదుపాయాలు ఉపాధి అవకాశాలు కల్పించాలి. ప్రాంతంలో ఉన్న ప్రధాన సమస్య అయిన చివరి గ్రామ సభ జరుగు తేదీ వరకు 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులకు ఆర్ & ఆర్ నష్టపరిహారం అందించాలని ప్రతి నిర్వాసిత కుటుంబానికి 2013 భూ సేకరణ చట్టం అనుసరించి ఇంటికో ఉద్యోగం ఇవ్వాలి. ఇంటి నష్టపరిహారం 2022 స్ట్రక్చర్ వేల్యూ ప్రకారం నష్టపరిహారం అందించాలి పోలవరం ప్రాజెక్ట్ దాని అనుబంధ ప్రాజెక్టుల్లో నిర్వాసితులకు 50 శాతం ఉద్యోగాలు ఇవ్వాలని ప్రభుత్వం జీవో తీసుకురావాలి ,ఇళ్ళు కట్టుకొనే వారికీ 6.5 లక్షలు ఇవ్వాలని, బీసీ కాలనీ, రేఖపల్లి ఎస్సీ కాలనీ, రామవరం గ్రామాలను ముంపు జాబితా లో చేర్చాలని, రేఖపల్లి గ్రామంకు, నోటిఫికేషన్ ఇచ్చి వ్యవసాయ భూములు కు నష్ట పరిహారం ఇప్పించలని ముంపుకు గురి అవుతున్న గిరిజనేతరులకు తిరువూరు, మైలవరం, నూజివీడు ప్రాంతాలల్లో పునరావాసం కల్పించాలని, ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొని వెళ్లి మాకు న్యాయం చేయాలని కోరారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే శిరీష దేవి అన్నారు. కార్యక్రమంలో బొర్రా నరేష్, బొర్రా నరసింహ రావు, ముత్యాల సిద్ధార్థ్, ముత్యాల చంద్రశేఖర్, ఎమ్ రమేష్, ముత్యాల రావు, కే బాలయ్య, వి సత్యనారాయణ, రేవు సింహాచలం, ముత్యాల బాను, బొర్రా ఆదినారాయణ, ఎంమధు, ఎంశంకర్రావు,పెట్టా ముత్యాలరావు, యన్ దుర్గారావు, జిరమణయ్య ,వి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

నేడు,వై ఎస్ ఆర్ పార్టీ విస్తృత స్థాయి సమావేశాన్ని జయప్రదం చేయండి...

పట్టణ అధ్యక్షుడు వెలమల

విశాలాంధ్ర-పాలకొండ: నేడు అనగా శనివారంవైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం జయప్రదం చేయాలని పాలకొండ పట్టణ వైఎస్ఆర్సిపి అధ్యక్షులు ఐదవ వార్డు కౌన్సిలర్ వెలమల మన్మధరావు శుక్రవారం పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు ఈ సందర్భంగా మన్మధరావు మాట్లాడుతూ మన అధినాయకుడు మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో సౌందర్య థియేటర్ దగ్గర లో ఉన్న రాయల్ కన్వెన్షన్ హాలులోశనివారం ఉదయం 10 గంటలకు సమావేశం నిర్వహించబడుతుందని తెలిపారు,ఈ విస్తృత స్థాయి సమావేశం పార్వతీపురం మన్యం జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శత్రుచర్ల పరీక్షిత్ రాజు అధ్యక్షతన నిర్వహించబడు తుందని వెల్లడించారు ఈ కార్యక్రమానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు హాజరవుతున్నారని వివిధ హోదాల్లో ఉన్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు అందరూ హాజరు అవ్వాలని విజ్ఞప్తి చేశారు.

కూటమి ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం

విశాలాంధ్ర-జియ్యమ్మవలస : మండలంలో గల కన్నపు దొర వలస గ్రామపంచాయతీలో శుక్రవారం సుపరిపాలన మొదటి అడుగు కార్యక్రమంలో కురుపాం నియోజకవర్గ ఎమ్మెల్యే రాష్ట్ర విప్ తోయక జగదీశ్వరి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టిందని ఆ అంధకారంలో ఉన్న రాష్ట్రాన్ని వెలుగులు నింపుతూ ప్రజల యొక్క సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వమే ఈ కూటమి ప్రభుత్వమని ఆమె అన్నారు. ఆమె గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలు వారికి వివరిస్తూ అవగాహన కల్పించారు అర్హులైన ప్రతి ఒక్కరికి పార్టీలతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి దత్తి లక్ష్మణరావు అరకు పార్లమెంటరీ పార్టీ అధికార ప్రతినిధి డొంకాడ రామకృష్ణ మండల పరిషత్ అధ్యక్షులు బొంగు సురేష్ టిడిపి మండల అధ్యక్షులు పళ్ల రాంబాబు జోగి బుజం గారు దాసరి రామారావు నాయుడు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతగా పనిచేయండి

నూతన పిఎసిఎస్ అధ్యక్షులకు ఎమ్మెల్యే జగదీశ్వరి హితవు



విశాలాంధ్ర-జియ్యమ్మవలస : మండలంలో గల చిన మేరంగి, బీజేపురం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం(పిఎసిఎస్)నూతన అధ్యక్షులుగా ఎన్నికైన రెడ్డి బలరామ స్వామినాయుడు సోములు మాస్టారులను కురుపాం నియోజకవర్గ ఎమ్మెల్యే రాష్ట్ర విప్ తోయక జగదీశ్వరి అభినందనలు తెలియజేసిన అనంతరం శాలువలతో ఘనంగా సన్మానం చేశారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మీ మీ ప్రాథమిక పరపతి వ్యవసాయ సంఘాల ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందించేలా చూడాలని అదేవిధంగా ప్రభుత్వం ఇచ్చే లక్ష్యాలను నెరవేర్చాలని ఆమె వారికి హితవు పలికారు.. ఈ కార్యక్రమంలో ఆమె వెంట అరకు పార్లమెంటరీ పార్టీ అధికార ప్రతినిధి డొంకాడ రామకృష్ణ మండల పరిషత్ అధ్యక్షులు బొంగు సురేష్ మండల అధ్యక్షులు పళ్ల రాంబాబు క్లస్టర్ ఇంచార్జ్ జోగి బుజంగారావు తెలుగుదేశం పార్టీ నాయకులు బడే జోగి నాయుడు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న సచివాలయ సిబ్బందికి సత్కారం

జనసేన మండల కార్యదర్శి పోత్తూరు విష్ణుమూర్తి

విశాలాంధ్ర-జీ.కే వీధి : మండలంలోని జర్రెల పంచాయితీలో శుక్రవారం గ్రామసభ కార్యక్రమాన్ని కార్యదర్శి,సర్పంచ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది.ఈ గ్రామ సభలో జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పొత్తూరు విష్ణుమూర్తి మాట్లాడుతూ పంచాయతీ పరిధి గ్రామాల సమస్యలపై గ్రామ సభలో చర్చించి తీర్మానించడం మైనదన్నారు. పంచాయతీలోని ప్రజలకు ఎన్నో సేవలు చేసిన సచివాలయ సిబ్బంది బదిలీపై వేరే సచివాలయానికి వెళుతున్న సిబ్బందికి దుస్సాలువలతో సన్మానం చేశారు..ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగరాజు,కార్యదర్శి శ్రీదేవి, ఎంపీటీసి లోవకుమారి, సినియర్ నాయకులు అడపా విష్ణుమూర్తి,కూటమి నాయకులు,వార్డుమెంబర్లు, పెసాకమిటీ సభ్యులు,డ్వాక్రా మహిళలకు,ఆశా వర్కర్లు అంగాన్వాడీ, సచివాలయం సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయునికి ఘన సన్మానం

విశాలాంధ్ర-జియ్యమ్మవలస : మండలంలో వనజలో గల గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల లో హిందీ ఉపాధ్యాయునిగా పనిచేస్తూ బదిలీపై వెళ్తున్న హిందీ ఉపాధ్యాయుడు బొత్స నాగార్జునకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అల్లు ప్రసాద్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు అంతా కలిసి ఘన సన్మానం చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఈయన విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని ఈయన బదిలీపై పార్వతీపురం మండలం డోకిశీల గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలకు బదిలీపై వెళ్లడంతో ఈయనకు ఈ విధంగా ఘనంగా సన్మానించారు కాగా విద్యార్థులకు ఉత్తమ విద్యా బోధన అందించిన ప్రతి ఉపాధ్యాయునకు ప్రత్యేకమైన గుర్తింపు లభిస్తుందని ప్రధానోపాధ్యాయులు రవి ప్రసాద్ ఆయనను. కొనియాడారు.

దేశం సుపరిపాలన పై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-చింతూరు: అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం రంపచోడవరం నియోజకవర్గ శాసనసభ్యురాలు శ్రీమతి మిరియాల శిరీష భాస్కర్ ఆదేశాల మేరకు. సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమం పై బూత్ యూనిట్ . సభ్యులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ప్రతి బూత్ లోని బూత్ సభ్యులు డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. ప్రతిరోజు 50 ఫోటోలు అప్లోడ్ చేసి టెలిగ్రామ్ బాట్ లోని మై టిడిపి యాప్ లో అప్లోడ్ చేయాలని తెలిపారు.ఈ నెల రోజులపాటు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ పార్టీ పని మన పనికి భావించి కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని అన్నారు. సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమం మండలంలో విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఇల్లా చిన్నారెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ ఓబిల్లనేని నరసింహారావు, కో క్లస్టర్ పొదిలి రామారావు, నాయకులు మల్లెల వెంకటేశ్వరరావు, యూనిట్ ఇంచార్జ్ లు ముత్యాల శ్రీరామ్మూర్తి, శీలం తమ్మయ్య, బూత్ ఇన్చార్జి లు తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ ఎంపీడీవో గా శ్రీనివాస రాజు..

విశాలాంధ్ర-వై.రామవరం: వై.రామవరం మండలానికి డిప్యూటీ ఎంపీడీవో గా ఆర్ ఎస్ శ్రీనివాస రాజు నియమితులైనట్లు ఎంపీడీవో బాపన్న దొర తెలిపారు.ఆయన కాజులూరు లో సీనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తూ పదోన్నతి పై ఇక్కడకు వచ్చారు.ఇంతవరకు డిప్యూటీ ఎంపీడీవో గా పని చేసిన డి.శివకుమార్ ఎన్టీఆర్ జిల్లా విశ్వన్నపట్నం కు బదిలీ అయ్యారు.నూతనంగా చేరిన డిప్యూటీ ఎంపీడీవో తో ఎంపీడీవో బాపన్న దొర సమావేశమై విధులు నిర్వహణ పై చర్చించారు.

అల్లూరి జయంతి వేడుకలు..

విశాలాంధ్ర-వై.రామవరం: వై.రామవరం ఎంపీడీవో కార్యాలయం లో శుక్రవారం అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు ను ఎంపీడీవో బాపన్న దొర ఆద్వర్యం లో నిర్వహించారు.ఈ సందర్భంగా అల్లూరి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.కార్యక్రమం లో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అనుమానితుల పై గట్టి నిఘా...

ఎస్ఐ షణ్ముఖరావు



విశాలాంధ్ర-జి. మాడుగుల : మండలంలో అనుమానితుల పై గట్టి నిఘా ఉంచి నట్లు ఎస్ ఐ షణ్ముఖ రావు తెలిపారు. శుక్రవారం ఉరుము కేంద్రంలో ముమ్మర వాహన తనిఖీలు చేపట్టారు. గంజాయి, మావోయిస్టు కార్యకల పై ఎప్పటి కప్పుడు నిఘా ఉంచి నట్లు చెప్పారు. గ్రామాల్లో అనుమానిత వ్యక్తులు సంచారిస్తే తమకు సమాచారం అందించాలని కోరారు. అనంతరం. అటుగా తిరిగి వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించి రికార్డులు తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో పోలీస్, సీఆర్ పీ ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు. ..